
నవభూమి

జిల్లా అనుబంధం

02 అక్టోబర్,2024 బుధవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in

## కూసుమంచి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన

# అడిషనల్ డీసీపీ




**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 01** కూసుమంచి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయాన్ని అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు.మంగళవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ గారు స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ....పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు. 5%౦% అమలులో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు, వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన ,ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొవాలన్నారు. స్టేషన్ స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు.

పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

## గుర్రాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో

# బతుకమ్మ సంబరాలు



**చంద్రుగొండ అక్టోబర్ 1 నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా నిర్వహించే అతి పెద్ద పండుగ బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు ప్రతి ఇంట్లో ఆడపడుచులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సందడి చేస్తారు ,భక్తి శ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తూ ప్రసన్నం చేసుకుంటారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సందడి నెలకొంది, గ్రామంలో ఉన్న వివిధ రకాల పువ్వులను విద్యార్థులు ఉపాధ్యాయులు సేకరించి పాఠశాలలో ఒక దెగ్గర కూర్చొని పేర్చి బతుకమ్మ తయారు చేశారు, గౌరమ్మకు పూజలు నిర్వహించిన్నారు అనంతరం విద్యార్థులు ఉపాద్యాయులు గ్రామస్తులు కలిసి ఆటపాటలు ఆడిన్నారు, బతుకమ్మ పండుగ విశిష్టత గురించి ఉపాద్యాయులు విద్యార్థులకు వివరించారు బతుకమ్మ పండుగను అందరూ సంతోషం నిర్వహించుకోవలని తెలిపారు ఆడపడుచులు సందడి చేసే ఈ పండుగకి బతుకమ్మ సాంప్రదాయం సంస్కృతి తెలిపే విధంగా గుర్రాయి గూడెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో బతుకమ్మ సంబరాలు నిర్వహించటం సంతోషంగా ఉన్నది అని తెలిపారు,ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ప్రవీణ,కృష్ణకుమారి గ్రామస్తులు పాల్గొన్నారు..



## సీతారాం ఏచూరి మరణం దేశానికి

# నష్టం : సిపిఎం




**జూలురుపాడు,అక్టోబర్ 01(నవభూమి ప్రతినిధి)** కమ్యూనిజానికి అంతం లేదని భారత దేశంలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపేది కమ్యూనిజమేనని నేడు ప్రపంచంలో అనేక దేశాలలో వామపక్ష పార్టీలు అధికారంలోకి వస్తున్నాయని అందుకు ఉదాహరణే శ్రీలంక లో సైతం అధికారంలోకి వచ్చిందని అన్నారు.రాబోయే రోజుల లో ప్రపంచానికి కమ్యునిజం మార్గదర్శి గా నిలుస్తుందని సీపీఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు.మంగళవారం వారం సీపీఎం గుండేపూడి గ్రామ శాఖ మహాసభ కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో జరిగిందని దానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బానోత్ మధు అధ్యక్షత జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పై విధంగా వ్యాఖ్యానించారు.తొలుత పార్టీ సీనియర్ నాయకులు వల్లమల సంజీవ రావు పార్టీ పతకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఇటీవల మరణించిన సి పి ఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ కమ్యునిస్టు దిగ్గజం ఏచూరి మరణం పార్టీకి,వామపక్ష ఉద్యమానికి దేశానికి తీరని నష్టమని ఆవేదన వ్యక్తంచేశారు. దేశం లో బీజేపీ ప్రభుత్వం మత తత్వాన్ని పెంచి హిందూ ముస్లిం ల మధ్య ఘర్షణలు సృష్టిస్తోందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.వైరా నియోజక వర్గ బాధ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణాలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీ లు ఇచ్చి వాటిని అమలు చేయడం లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయిందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ కేవలం 25శాతం మాత్రమే అయింది.మాన్యూవల్ పహాణి ద్వారా రుణాలు పొందిన రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు భూముల కోల్పోయిన మండల రైతాంగానికి ఇవ్వాలని కోరారు.మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ మండలంలో ప్రజా పోరాటంలో గుండేపూడి కార్య కర్తల కృషి ఎనలేని దని అన్నారు. ఈ ప్రాంతంలో సి పి ఎం పార్టీని బలోపేతం చేసిన సూర అప్పయ్య,కంగాల బుచ్చయ్య,కాసాని ఐలయ్య, చావా సత్యం,యాస కొండల్ రావు లు చూపిన బాటను ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ ఎర్ర జెండా ను మరింత ఎరుపెక్కిస్తామని ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వల్లమల చందర్ రావు,గ్రామ శాఖ కార్య దర్శి ఇల్లంగి సీతా రాములు,గడిదేశీ కనకరత్నం,పద్దం సుగుణ,వల్లమల దానయ్య,ఆనగంటి సత్యనారాయణ,భూక్యా సురేష్, ఇస్లావత్ భద్రు,బోడ లక్ష్మ,భూక్యా సక్రు, జెమ్మి యశ్వంత్, అభిమిత్ర,పవన్,అరుణ కుమారి, వసంత,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన నవితారెడ్డి



**చింతకాని, నవభూమి, అక్టోబర్ 1:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన ఇనుకుళ్ళ సీతారామిరెడ్డి, ఉషా దంపతుల కుమార్తె నవిత రెడ్డి రాష్ట్రస్థాయి సీనియర్ విభాగం కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఖమ్మం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లోటస్ బ్రాంచ్ లో పదో తరగతి చదువుతున్న నవితారెడ్డి ఇటీవల ఖమ్మం లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో రాణించడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైనది. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నవిత రెడ్డి ఎంపికవడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. త్వరలో హైదరాబాదులో రాష్ట్ర స్థాయి కబాడీ పోటీలు జరగనున్నాయి.

# మైలారం పాఠశాలలో ఘనంగా సద్దుల బతకమ్మ వేడుకలు



**గుండాల అక్టోబర్ 1 నవభూమి:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మైలారం నందు సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపు కోవడం జరిగింది. ఈ యొక్క బతుకమ్మ సంబరాలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు జి కుమార్ రాజా, విద్యార్థినీ విద్యార్థులు, అంగన్ వాడి టీచర్ బాయమ్మ, ఆయా సావిత్రి, విద్యార్థులు రంగు రంగుల పూలతో బతకమ్మను పేర్చి ఆట పాటలతో నృత్యాలు చేశారు. అనంతరం తెలంగాణ బతకమ్మ సంస్కృతి సాంప్రదాయాల గురించి విద్యార్థులకు తెలంగాణ బకతుమ్మ వైభవం గురించి అమూల్యమైన సందేశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అంతట జరిగే పండుగలలో అతి పెద్ద పండుగ బతుకమ్మ అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆటా పాట సెంటర్లలో సౌకర్యాలు కప్పించండి

### మహిళలకు ఇబ్బందులు లేకుండా ఘాట్లు సిద్ధం చేయాలి

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి:** బతుకమ్మ ఆటలు ఆడే బస్తీలు, గ్రామాలు, ప్రధాన సెంటర్లలో మున్సిపల్, గ్రామపంచాయతీ సకల సౌరకార్యాలు కల్పించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులకు మంగళవారం ఆదేశించారు. మున్సిపల్ వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, స్థానిక పెద్దల సహకారం తీసుకొని బతుకమ్మ ఆడే సెంటర్లను గుర్తించి ఆ ప్రాంతాల్లో పారిశుధ్యం, విద్యుత్, త్రాగునీరు వంట సౌకర్యాలు కల్పించాలని మహిళల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బతుకమ్మలు వేసే ఘాట్లను సిద్ధం చేయాలనీ, ఎలాంటి ప్రమాదాలు చేటుచేసుకోకుండా నిత్యం సిబ్బందిని పర్యవేక్షణకు ఉంచాలని సూచించారు. ఆకతాయిలపట్ల పోలిసు శాఖా కఠినంగా వ్యవహరించాలని, పండుగను ప్రజలు ప్రశాంతవాతావరణంలో నిర్వహించుకునే విధంగా ఏర్పాట్లు చేయాల్సిన భాధ్యతను అధికారులు విస్మరించవద్దన్నారు.

### చేతన ఫౌండేషన్ సహాయంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

# నోట్ బుక్స్, టీవీల పంపిణీ









**ఇల్లెందు రూరల్ అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి:** చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇల్లెందు మండలం కొమరారం కాంప్లెక్స్ నందు కొమరారం పాఠశాల పరిధిలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు నోట్ బుక్స్, టీవీ లు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కొమరారం కాంప్లెక్స్ పరిధిలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 300 మంది పిల్లలకు వారికి సంవత్సరం అంతా సరిపోను నోట్ పుస్తకాలు, రెండు పాఠశాలలకు టీవీలు, వారి కోసం బ్యాగులు మంగళవారం కాంప్లెక్స్ పరిధిలో అందరూ ఉపాధ్యాయుల సమక్షంలో వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ సేవా రంగంలో ముందుండి తమ వంతు సహాయం అందించే చేతన ఫౌండేషన్ వారు తమ దయా గుణాన్ని చాటుకున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నోట్ బుక్స్ కూడా తీసుకోలేని పరిస్థితులలో చాలామంది ఉంటారు. అలాంటి వారిని గుర్తించి ఈ రోజు అందరికీ సహాయపడుతున్న చేతన ఫౌండేషన్ కు కొమరారం పాఠశాల సముదాయం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తూ మరిన్ని ప్రభుత్వ పాఠశాలలకు మీ వంతు సహాయ సహకారాలు అంద చేయవలసిందిగా ఫౌండేషన్ వారిని కోరారు. చేతన ఫౌండేషన్ వారు చేసిన కార్యక్రమాలలో అతి ముఖ్యమైన కార్యక్రమాలు పేద విద్యార్థులకు సోలార్ లాంప్ లు అందజేత, ప్రమాదంలో కాళ్లు కోల్పోయిన వారికి కృత్రిమ పాదాలు అందజేయడం, పేద విద్యార్థులకు లాప్టాప్ అందించడం, ఎక్కువ శాతం విద్యారంగానికి కృషి చేస్తున్న చేతన ఫౌండేషన్ సేవలు ఎల్లప్పుడూ మారుమూల ఏజెన్సీ గ్రామాలకే అందుతాయని చేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెనిగళ్ళ వెంకటేశ్వరరావు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అమర్ సింగ్ తండా ప్రధానోపాధ్యాయుడు భూక్య సతులాల్ సహకారంతో నిర్వహించి పాఠశాలలకు తన వంతు చేతన ఫౌండేషన్ సహకారంతో నోట్ బుక్స్ టీవీలు స్కూల్ బ్యాగులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, చేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, హ్యూమన్ రైట్ కమిషన్ జిల్లా అధ్యక్షులు అంజమ్మ, చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డా సీతారామయ్య, చంద్రకాని నవీన్ యాదవ్, భూక్యా సత్తులాల్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మొగరాలగుప్ప పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

- సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ
- పాఠశాల హెచ్ఎం స్వరూప భవాని





**ములకలపల్లి అక్టోబర్ 1 నవభూమి:** ములకలపల్లి మండల పరిధిలో మోగరాలగుప్ప పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు పాఠశాల హెచ్ఎం కే స్వరూప భవాని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చి అనుసరిస్తున్న సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలబడుతుందని, తీరొక్క పువ్వులతో బతుకమ్మ సజ్జలతో ఎంతో కన్నుల పండుగగా జరుపుకుంటున్న బతుకమ్మ సంబరాలను మంగళవారం నాడు ములకలపల్లి మండల పరిధిలోని మోగరాలగుప్ప పాఠశాలలో ముందస్తు వేడుకలు నిర్వహించినట్టు ఆ పాఠశాల హెచ్ఎం స్వరూప భవాని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీరొక్క పువ్వులను తీసుకువచ్చి చూడ చక్కని అందంగా పేర్చి బతుకమ్మను స్మరిస్తూ చిన్నారులు చేసిన పాటలు నృత్య రూపకాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు విచిత్ర వేషధారణతో హాజరై బతుకమ్మ సంబరాలు విజయవంతం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పేదల బతుకులు మార్చే ప్రశ్నించే తత్వంగా ఎదిగిన బతుకమ్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం పండుగ వాతావరణం పాఠశాలలో కల్పించడం బతుకమ్మ సంబరానికి వన్నెతెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధీర్, అంగన్వాడి టీచర్లు రమాదేవి, వసంత, ఆయా రాజమ్మ, దేవి, గ్రామస్తులు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# వేమన శతక పుస్తకాలు ప్రచురించిన లైవ్ సంస్థ

## విద్యార్థులకు పంపిణీ చేసిన కిషోర్ రెడ్డి, శ్రీదేవి దంపతులు



**సత్తుపల్లి,నవభూమి,అక్టోబర్ 1 :**వేమన శతకం పద్య పుస్తకాన్ని విద్యార్థులకు ఉచితంగా అందచేసేందుకు లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ వెయ్యి కాపీలను ముద్రించింది. తల్లిదండ్రులు గంగ్ర రామిరెడ్డి, లక్ష్మీ కాంతమ్మ స్మారకార్థం లైవ్ సంస్థ డైరెక్టర్ గంగ్ర కిషోర్ కుమార్ రెడ్డి ఈ పుస్తకాలను ముద్రింప చేశారు . ఇప్పటికే రెండు వేల పుస్తకాలను గార్లపాటి పాపాచలం, బొల్లేపల్లి సత్యనారాయణ రాజు స్మారక ట్రస్ట్, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ముద్రింపజేసి విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యా సంస్థల కోరిక మేరకు మరో వెయ్యి పుస్తకాలను లైవ్ సంస్థ ప్రచురించింది. వీటిని గంగ్ర కిషోర్ కుమార్ రెడ్డి, శ్రీదేవి దంపతులు మంగళవారం సత్తుపల్లి పట్టణం లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు అందచేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దసరా సెలవులలో విద్యార్థులు సెల్ ఫోన్లతో కాలం వృథా చేయకుండా వేమన పద్యాలు చదవడం, రాయడంలో నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ప్రైవేటు విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ తో పాటు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, లైవ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్లు గార్లపాటి రామకృష్ణ, బొల్లేపల్లి మధుసూదన రాజు పాల్గొన్నారు.

# మీకోసం మేమున్నాం సంస్థ ద్వారా ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చర్ల అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని గొమ్ముగూడెం పంచాయతీ గాంధీనగరం గ్రామానికి చెందిన కోడిరెక్కల శ్రీకాంత్ కులాంతర వివాహం చేసుకొని, ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న క్రమంలో ఓ పాప జన్మించింది. ఆరు నెలలు కూడా నిండకముందే ఆ పాపకు ఓ వింత రోగం సోకి లివర్ పెరుగుతూ పొట్ట ఉబ్బిపోతుంది. భద్రాచలం వరంగల్ హైదరాబాద్ ఆస్పత్రులన్నీ తిప్పి తన దగ్గర ఉన్న సొమ్ము మొత్తం ఖర్చు చేసి అప్పుల్లో కూరుకున్న పరిస్థితి. ప్రస్తుతం హైదరాబాద్ లోని నీలోఫర్ ఆస్పత్రిలో ఉంచి ఆపరేషన్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ ఆపత్కాలంలో ఆర్థిక సహాయం కోసం మీకోసం మేమున్నాం టీం ద్వారా ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన పదిహేను వేల రూపాయలను మంగళవారం ఉదయం11.30 గంటలకు చర్ల లోని మేమున్నాం కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం మీకోసం మేమున్నాం సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఇప్పటి వరకు 901 సేవా కార్యక్రమాలు పూర్తి చేసుకుని సుమారు 82 లక్షల రూపాయలను లబ్ధిదారులకు వితరణ చేయడం జరిగిందని, ఓ మారు మూల ప్రాంతంలో ప్రారంభించిన ఈచిన్న స్వచ్ఛంద సంస్థ ఇన్ని కార్యక్రమాలు చేపట్టిందంటే, ఇదంతా దాతల సహకారమేనని, అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, తోటమల్ల రమణమూర్తి, గూబ సురేష్, కోడిరెక్కల వెంకటేశ్వర్లు, గొట్టిపాటి శ్రీనివాసరావు, ముమ్మనేని అరవింద్, దొడ్డి సూరిబాబు, దశరథ రామ్మోహన్, బూహ్యావరపు ప్రతాప్, కొమరవరపు రవి, స్వామి తదితరులు పాల్గొన్నారు

## బ్రిలియంట్‌లో అబ్బురపరిచిన

# బతకమ్మ సంబరాలు

**బూర్గంపాడు అక్టోబర్ 1 నవభూమి:** స్థానిక సారపాక లో గల బ్రిలియంట్ విద్యాసంస్థల నందు బొడ్డెమ్మ పండుగకు స్వాగతం పలుకుతూ నిర్వహించిన సంబరాలు ముందుగా పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి దేవి అమ్మవారి సమక్షంలో సాంప్రదాయ బద్దంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలై న స్వర్ణకుమారి అమ్మవారికి పూల మాల వేసి గౌరీదేవి పూజ నిర్వహించారు. అనంతర%శీ% బ్రిలియంట్ విద్యాసంస్థల లోని ఉదయగిరి, ఆరావలి, నీలగిరి టీమ్స్ యొక్క విద్యార్థులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారుచేసి సాంప్రదాయ దుస్తులతో విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాలను ఎంతో కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థలు చైర్మన్ బి ఎన్ ఆర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుగొమ్మగా నిలిచి విశ్వ వ్యాప్త ఖ్యాతిని ఆర్జించి తెలంగాణా సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెబుతుంది అన్నారు. బతుకమ్మ పండుగను అద్భుతమైన పూల ఉత్సవంగా ప్రకృతిని పూజించే పండుగగా ఆడ పడచులు ఎంతో సంబరంగా జరుపుకునే ఈ వేడుక ఆత్మీయ అనుబంధాలను గుర్తుచేస్తూ బతుకమ్మ పండుగను ఎంతో విశిష్టమైనదిగా భావిస్తారు. తెలంగాణా ఆడపడుచులకు ఇది ఒక పెద్ద పండుగగా జరుపుకోవడం మనకు ఆనవాయితీగా వస్తుంది. తొమ్మిది రోజులు వరుసగా మన ప్రకృతి నుంచి ఎన్నో రకాల పూలు తీసుకొచ్చి ఒక్కొక్క రోజున ఒక ప్రత్యేకమైన దేవతా మూర్తి అలంకరణ పేరుతో తొమ్మిది రోజులు పాటు ఈ పండుగను పిల్లలు పెద్దలు జరుపుకుంటూ ఉంటారు. తొమ్మిది రోజులు తర్వాత తెలంగాణలోని బావులు చెరువులు పూలతో నిండడం వలన కాలుష్య నిర్మూలన జరుగుతోంది కనుక మన సంస్కృతి సంప్రదాయాలను మరచిపోకుండా పండుగలను ఇలానే జరుపుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి.ఎన్.ఆర్, హెడ్ మిస్సెస్ స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు





## జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన మహదేవపూర్

# ఏరియా కమిటీ దళసభ్యుడు

**కొత్తగూడెం అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి:** ఆళ్లపల్లి మండలం, అడవిరామారం గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీకి పనిచేస్తున్న ఏటూరునాగారం మహదేవపూర్ ఏరియా కమిటీ దళసభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట మంగళవారం స్వచ్ఛందంగా లొంగిపోయాడు. దీనికి సంబంధించిన వివరాలు ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. మడకం ఇడుమయ్య 15 ఏళ్ల క్రితం కరిగుండెం గ్రామం, (ఛత్తీస్గఢ్ ) నుండి అడవి రామారం గ్రామం వలస వచ్చాడు. ఇతను 3వ తరగతి వరకు అడవిరామారంలో చదువుకున్నాడు. చాలా సంవత్సరాలు వ్యవసాయ కూలీగా పనిచేసిన అనంతరం గత ఏడాది జనవరి 30న తనకు సోదరుడయిన పునేం ఇడుమయ్య (అడవిరామారం) కలిసి టి ఎస్ సి ఎం దామోదర్ సమక్షంలో మావోయిస్ట్ పార్టీలో సభ్యుడిగా చేరి మావోయిస్ట్ పార్టీ భద్రతా బలగాలపై చేసిన వివిధ దాడుల్లో పాల్గొన్నాడు. మావోయిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడైన కంకణాల రాజిరెడ్డి(వెంకన్న)కు గార్డ్ గా కూడా ఇతను పనిచేశాడు. మావోయిస్ట్ పార్టీకి చెందిన నాయకులు, దళసభ్యులు ఆదివాసి ప్రజలను బెదిరిస్తూ,యువతీ యువకులను, మైనర్ బాలబాలికలను మిలీషియాలో మరియు దళాల్లో బలవంతంగా చేర్చుకుంటూ ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ మావోయిస్ట్ పార్టీకి ఎవరూ సహకరించవద్దని, మావోయిస్ట్ పార్టీకి వ్యతిరేకంగా పోరాడి తను హక్కులను కాపాడుకోవాలని, తమ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆదివాసీ గ్రామాల ప్రజలను పోలీసులు కోరారు.లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, స్వయంగా గానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయే దళసభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది. ఇప్పటికే అనేకమంది నిషేధిత మావోయిస్ట్ పార్టీ నాయకులు, సభ్యులు తమ పార్టీ ప్రజలలో ఆదరణ కోల్పోయిందని గ్రహించి ఈ సిద్దంతాలు విజయం సాదించలేవని తెలుసుకొని, ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని అనేకమంది పోలీసు వారి సమక్షంలో లొంగిపోతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చెప్పారు.





## ఉషోదయలోపాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**ఏనుకూరు, నవభూమి, అక్టోబర్ 1:** మండల కేంద్రమైన ఏనుకూరులోని ఉషోదయ పాఠశాలలో దసరా సెలవులు పురస్కరించుకొని పాఠశాలకు చివరిరోజైనా బుధవారం బతుకమ్మ ముందస్తు సంబరాలను ఘనంగా నిర్వహించారు. బాలికలంతా తల్లిదండ్రులతో కలిసి ఇంటి వద్ద నుండి బతుకమ్మలను తయారు చేసుకుని పాఠశాలకు వద్దకు వచ్చారు. పాఠశాలలో బాల బాలికలంతా ఉపాధ్యాయులతో కలిసి సంబరాలు నిర్వహించారు. తొలుత అందరూ కలిసి గౌరీ దేవికి పూజ నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ కోలాట నృత్యాలతో ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సమీపంలోని సాగర్ కాలవ వద్దకు వెళ్లి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావణి కిరణ్ ఉపాధ్యాయులు నరసింహారావు, శారద, దుర్గ,ఐశ్వర్య, తేజు, మణి, రాము తదితరులు పాల్గొన్నారు.

## గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**అశ్వాపురం అక్టోబర్ 1 నవభూమి:** అశ్వాపురం మండలంలోని గొందిగూడెం గ్రామం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలను ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు అందరు కలిసి బతకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తొలిత విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. తెలంగాణ సాంప్రదాయాలకు సంస్కృతికి ప్రతికగా నిలిచే బతుకమ్మ పండగను తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తితో, సంబరంగా జరుపుకునే వేడుకను ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మ, గౌరమ్మ పాటలు పాడుతూ ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందు, సీనియర్ ఉపాధ్యాయులు గుగులోత్ వీరస్వామి, పిడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఎల్ నాగేశ్వరరావు, కవిత,కృష్ణకుమారి, శైలజ, సారమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్లుగా గిరి బిడ్డలు

- గిరిజన గురుకులంకు ర్యాంకుల పంట
- 5గురికి ఎంబీబీఎస్ సీట్లు
- రెండవవిడత కౌన్సిలింగ్లో మరికొంతమందికి ఛాన్స్









**కొత్తగూడెం (భద్రాచలం ) అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి:** గిరిజన గురుకులం – భద్రాచలం సిఓఈ (గర్ల్స్ ) కళాశాల విద్యార్థినీలు తమ సత్తా చాటారు. తొలి దశ కౌన్సిలింగ్ లోనే ఏకంగా ఐదుగురికి ఎంబీబీఎస్ సీట్లు వచ్చాయి. గిరి బిడ్డలు డాక్టర్లుగా అయ్యే అవకాశం కలిగింది. రెండవ విడతలో మరికొంతమందికి సీట్లు వచ్చే అవకాశం ఉంది. అరుదైన ఈ అవకాశాన్ని సొంతం చేసుకున్న భద్రాచలం గిరిజన గురుకులం రాష్ట్ర స్థాయిలోనే చరిత్ర సృష్టించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచలం గిరిజన గురుకులం సిఓఈలో గత కొద్ది సంవత్సరాలుగా జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ పరీక్షల తర్ఫీదు ఇస్తున్నారు. ఇప్పటికే అనేకమంది గిరి బిడ్డలు సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా స్థిరపడేందుకు ప్రయత్నం జరగగా, తాజాగా పెద్ద మొత్తంలో ఎంబిబిఎస్ సీట్లు సాధించటం విశేషం. సోమవారం జరిగిన నీట్ తొలి దశ కౌన్సిలింగ్ లో ఈ కళాశాలలో చదివిన గిరిజన విద్యార్థినిలు అయిదుగురికి ఎంబిబిఎస్ సీట్లు దక్కటం గమనార్హం. వి.వీర కుమారి, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ మహబూబ్ నగర్, కె చైతన్య, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ గద్వాల్, పి.గీతాంజలి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ గద్వాల్, కే సాత్విక డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజ్ హైదరాబాద్, ఇ.అమృతరాణి, మహేశ్వర్ పివిటి మెడికల్ కాలేజ్ హైదరాబాద్ లో సీట్లు లభించి నట్లు భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఏ. పద్మావతి వెల్లడించారు. వీరంతా 2023 –24 విద్యా సంవత్సరంలో భద్రాచలం గిరిజన గురుకులంలో ఇంటర్



ద్వితీయ సంవత్సరం బైపిసి కోర్సు పూర్తి చేశారని, హైదరాబాదులో గిరిజన గురుకులం నిర్వహిస్తున్న లాంగ్ టర్మ్ కోచింగ్ తర్ఫీదు పొందారని తెలిపారు. గిరిజన గురుకులాల సొసైటీ ఉన్నతాధికారులు, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి కె నాగార్జున రావు ప్రోత్సాహం, కళాశాల స్టాఫ్ తర్ఫీదుతో విద్యార్థినిలు ఎంబిబిఎస్ సీట్లు సాధించారని తెలిపారు. ఇదిలా ఉండగా రెండో విడతలో కూడా గిరిజన గురుకుల కళాశాలలో చదివిన విద్యార్థినీలకు మరిన్ని ఎంబీబీఎస్ సీట్లు వచ్చే అవకాశం ఉంది.

# ఇందిరా డెయిరీ పనుల్లో వేగం పెంచాలి



**ఖమ్మం, కలెక్టరేట్, నవభూమి, అక్టోబర్ 1:** ఇందిరా డెయిరీ ఏర్పాటుకు సంబంధించి చర్యలు వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివో, ఎంపీవో, డిపిఎం, ఏపీఎం, పంచాయతీ రాజ్, విద్యుత్ అధికారులతో ఇందిరమ్మ డెయిరీ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఇందిరమ్మ డెయిరీ కి సంబంధించి పాల సేకరణ కేంద్రాల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాల్లో మిల్క్ చిల్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు స్థల సేకరణ చేసి, విజయ డెయిరీ వారిచే కావాల్సిన పరికరాల సేకరణ పూర్తి చేయాలన్నారు. ప్రతి రైతుకు సంబంధించి బ్యాంక్ ఖాతా నెంబర్ల సేకరణ జరగాలని, ఒక పుస్తకం అందించి, లావాదేవీలన్ని ఆ పుస్తకంలో నమోదు చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో సమన్వయం చేసుకొని, డ్రిప్ తదితర పథకాల లబ్ది పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్ల ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు. డిమాండ్ ఉండి, లాభదాయకంగా ఉన్న యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టలన్నారు. మండల మహిళా సమావేశాలకు ఎంపిడివో, ఎంఇఓ, వైద్యాధికారి, సిడిపిఓ తదితర మండల అధికారులు పాల్గొనాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నర్సరీలకు సంబంధించి ఆయా ప్రదేశాల్లో డిమాండ్ ఉన్న మొక్కల పెంపకం జరిగేలా చూడాలన్నారు. అవెన్యూ, హోమ్ స్టెడ్ కు కొన్ని మొక్కలు ఉంచుకొని, మిగతావి ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా పెంచుతున్న మొక్కలు అందించేలా నర్సరీల్లో పెంచాలన్నారు. హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడిల్లో న్యూట్రీ గార్డెన్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల అవసరం ఉన్న చోట్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.





విద్యా సంస్థల్లో, మార్కెట్ ప్రదేశాల్లో కమ్యూనిటీ టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. రెయిన్ వాటర్ హార్వేస్టింగ్ ప్రదేశాలు గుర్తించి ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి అడిగిన వారందరికీ పనులు కల్పించాలన్నారు. లేబర్ బడ్జెట్ పై దృష్టి పెట్టాలన్నారు. క్షేత్ర పర్యటన లో ఉపాధిహామీ పనుల తనిఖీలు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఎంపిడివో లు, ఎంపీవో లు, డిపిఎం లు, ఏపీఎం లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్ లెంట్, ఎమిలీ, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు





**అశ్వాపురం అక్టోబర్ 1 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని, ఎక్స్ లెంట్ స్కూల, ఎమిలీ పబ్లికస్కూల్, పాఠశాల యాజమాన్యాల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమిలీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలను పాఠశాలలో జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, విద్యార్థులకు బతుకమ్మ పండుగ రాష్ట్ర పండుగని, తెలంగాణ రాష్ట్ర గొప్పతనం గురించి వివరిస్తూ 9 రోజులు వరుసగా జరుపుకునే ఈ బతుకమ్మ పండుగలో ఎంగిలి పువ్వు బతుకమ్మ మొదలు సద్దుల బతుకమ్మ వరకు పండుగను ఘనంగా నిర్వహించుకొని గంగమ్మ ఒడిలోకి చేరుస్తారని బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఎక్స్ లెంట్ పాఠశాలలో జరిగిన బతుకమ్మ వేడుకలలో పాఠశాల ప్రిన్సిపల్ పాల లెనిన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు రాష్ట్రానికి ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత నుంచి చాలా ఘనంగా రాష్ట్ర మంతట నిర్వహిస్తూ మన రాష్ట్రాన్ని చూసి పక్క రాష్ట్రాల్లో కూడా బతుకమ్మ వేడుకలు నిర్వహించటం చాలా సంతోషకరమని విద్యార్థులందరూ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగను గుర్తుపెట్టుకొని మిగిలిన రోజులు కూడా బతుకమ్మ వేడుకల్లో పాల్గొనాలని సంతోషకరంగా ఉండాలని విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయురాలు,విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సూచనలిస్తున్న దృశ్యం

## వ్యవసాయ శాఖాధికారుల సూచనలు పాటించాలి

**గార్ల, నవభూమి, అక్టోబర్ 1:** మిర్చి పంటకు సోకే చీడపీడల నివారణకు వ్యవసాయ శాఖాధికారుల సలహాలు సూచనలు పాటించి క్రిమిసంహారక మందులను పిచికారి చేయాలని మల్యాల వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కిషోర్, క్రాంతి కుమార్ రైతులకు సూచించారు. గార్ల మండలం మర్రిగూడెం, రాజు తండా పరిసరాల ప్రాంతాల్లో రైతులు సాగు చేస్తున్న మిర్చి క్షేత్ర సందర్శన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మిర్చి పంటకు ప్రస్తుతం సోకుతున్న ముడత, నల్లి తెగులు నివారణకు వ్యవసాయ శాఖాధికారులు సూచించే క్రిమిసంహారక మందులను తగిన మోతాదులో పిచికారి చేయాలని, అధిక మొత్తంలో పిచికారి చేస్తే పంట దిగుబడి తగ్గిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, తదితరులు పాల్గొన్నారు.



## వయో వృద్ధులు తమ జీవిత అనుభవాలను

# యువతరానికి అందించాలి

- అంతర్జాతీయ వయోవృద్ధుల, అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్
- జిల్లా ఆసుపత్రిలో వయో వృద్ధులకు ప్రత్యేక విభాగం ఏర్పాటుకు చర్యలు
- సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి
- కలెక్టరేట్‌లో వృద్ధుల సహాయార్థం అవసరమైన చర్యలు
- వృద్ధులతో ఎల్లప్పుడూ కృతజ్ఞతా పూర్వకంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 01:** వయోవృద్ధులు తమ జీవిత అనుభవాలను యువతరానికి అందించాలని, యువత తమ ఇంట్లో ఉన్న వృద్ధులతో, పెద్దవాళ్లతో ఎల్లప్పుడూ మాట్లాడుతూ, వారి అనుభవాలను నేర్చుకోవాలని, నేటి సమాజం ఈ స్థాయికి చేరుకునేందుకు దోహదపడిన వారికి యువత ఎల్లప్పుడూ కృతజ్ఞతాపూర్వకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక టి.టి.డి.సి. సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ, ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజం కొంత నిలబడిందంటే దానికి కారణం నేటి వృద్ధులు, గత 40, 50 సంవత్సరాలుగా చేసిన కృషి, వేసిన పునాది కారణమని అన్నారు. నేడు దేశం ఆర్థికంగా, సామాజికంగా ఎదిగి ఈ స్థాయికి చేరుకోవడంలో భాగస్వామ్యం వహించిన వయో వృద్ధులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. వయో వృద్ధులతో నేటి యువత సమయం గడపాలని, మన తాత, అమ్మమ్మ, నానమ్మలతో గడిపే సమయం వల్ల మనకు మంచి పరిజ్ఞానం, జీవిత అనుభవాలు వస్తాయని, వృద్ధులకు సైతం మనం గడిపే సమయం చాలా ఉత్సాహం, సంతోషం కల్గిస్తాయని అన్నారు. వయో వృద్ధులకు ఉన్న అనుభవాలను యువతరానికి అందించాలని కలెక్టర్ కోరారు. కుటుంబ బంధాలను బలోపేతం చేయడానికి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలలో వారానికి ఒక రోజు రెస్పెక్ట్ ఫర్ ఎల్డర్స్ రోజుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వయో వృద్ధులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక డాక్టర్లు, విభాగం కన్సల్టేషన్ సమయం ఏర్పాటు చేయబోతున్నామని, మరో 2 వారాలలో ప్రారంభిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేకంగా అటెండర్, వీల్ చైర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సీనియర్ సిటిజన్స్, తమ హక్కులపై అవగాహన కల్గి ఉండాలని కలెక్టర్ అన్నారు. రాబోయే వారం దీనిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సీనియర్ సిటిజన్స్ చట్టం విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సీనియర్ సిటిజన్స్ చట్టంపై వచ్చే కేసులను ఎప్పటికప్పుడు సకాలంలో డిస్పోస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి మాట్లాడుతూ, గతంలో ఆడపిల్లలు విద్యకు దూరంగా ఉండేవారని, నేటి సమాజంలో మహిళలు పీజి, డాక్టరేట్ వంటి ఉన్నత స్థాయి చదువులు చదువుతూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఈ మార్పుకు కారణమైన మన పెద్దలకు, వృద్ధులకు ధన్యవాదాలు తెలపాలని అన్నారు. నేటి బాలికలు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులకు సంయుక్తంగా అవగాహన కల్పిస్తామని, సీనియర్ సిటిజన్ కేసులు వచ్చినపుడు ఎలా డీల్ చేయాలి, ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సంవత్సరం లోపు కనీసం 50 మంది వృద్ధులకు ఉపయోగంగా,ఆహ్లాదంగా ఉండే విధంగా ఓల్డేజ్ హోం నిర్మిస్తామని అన్నారు. అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ 10 మందిని జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి, జిల్లా సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు వి. చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి జనార్దన్, వయోవృద్ధులు,











వయోవృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డారు ప్రభుత్వ కొలువులు సాధించారు







**ఏనుకూరు, నవ భూమి, అక్టోబర్ 1 :** ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని లక్ష్యంతో ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి చదివి ఎట్టకేలకు ఉద్యోగాలు సాధించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ ఫలితాల్లో మండల కేంద్రంలోని ఏనుకూరుకు చెందిన యాసాను శ్రావణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్జిటి విభాగంలో 14వ ర్యాంకు పొంది ఉద్యోగాన్ని సాధించింది. శ్రావణి ఏన్కూర్ లో గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు నవోదయ, గురుకుల కోచింగ్ ఇస్తూ ఎంతో మంది విద్యార్థులు తీర్చిదిద్దింది. ఒకవైపు కుటుంబ బాధ్యతలతో పాటు మరోవైపు విద్యార్థులకు కోచింగ్ ఇస్తూ ఎంతో కష్టపడి చదివింది. ఆమె భర్త కిరణ్ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఆమె ఉద్యోగం సాధించడానికి కారణం కోచింగ్ అనుభవాలతో పాటు ఆమె భర్త కిరణ్ ఇచ్చిన సలహాలు సూచనలు ఎంతో ఉపయోగపడ్డాయని ఆమె తెలిపారు. ఈమెతో పాటు లింగన్నపేట పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన బుద్ధ ఉష ఖమ్మం జిల్లాలో ఎస్జీటీ విభాగంలో ఉద్యోగం సాధించింది. తల్లిదండ్రులు బుద్ధ వెంకులు, కమలమ్మ కూలి పని చేస్తూ వారికున్న ముగ్గురు పిల్లల్ని కష్టపడి చదివించారు. ఉష ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగ సాధించగా మిగిలిన ఇద్దరు పిల్లలు రామారావు యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా కాశీం కండక్టర్గా పని చేస్తున్నట్లు తెలిపారు. అదే పంచాయతీ పరిధిలో ముత్తమాల రమేష్ ఖమ్మం జిల్లాలో ఎస్జీటీ విభాగంలో 84 ర్యాంకు పొంది ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించాడు. తండ్రి కనకయ్య ఏన్కూర్లో చెప్పులు దుకాణం నిర్వహిస్తూ పిల్లల్ని కష్టపడి చదివించాడు.

# అధ్యక్ష కార్యదర్శులు

## టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడుగా యాదగిరి

**గార్ల, నవభూమి, అక్టోబర్ 1:** టి పి టి ఎఫ్ గార్ల మండల కమిటీ అధ్యక్షుడిగా పి. యాదగిరి నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గార్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం సంఘం మండల సీనియర్ నాయకుడు శీలం శెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యాదగిరి నాయక్ తో పాటు మండల ప్రధాన కార్యదర్శిగా జి. బాలాజీ నాయక్, ఉపాధ్యక్షులుగా పి. వెంకట రెడ్డి, కవిత, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గా కె. హనుమంతు, మహిళా ప్రతినిధులు రోజ రమణి, తిరుప, పార్వతి, వెంకట స్వామి, గౌరవ సలహాదారులుగా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్ కె మీరా, సంతు, రామనాథం, రమేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న సంఘానికి ఉపాధ్యాయులు సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు.




# పాఠశాలలో ముందస్తు బతకమ్మ సంబరాలు





**కల్లూరు, నవభూమి, అక్టోబర్ 1:** స్థానిక ప్రతిభ విద్యాలయంలో మంగళవారం ముందస్తు బతకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థినీ, విద్యార్థులు వివిధ రకాల పూలతో అందమైన బతుకమ్మలు తయారుచేసి ఆటపాటలతో నృత్యాలు చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్, కరస్పాండెంట్ లక్కినేని రఘు, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కుక్కల దాడులు గొర్రెలు మృతి

**కారేపల్లి, నవభూమి, అక్టోబర్1 :** వీధి కుక్కలు దాడి చేయడంతో 21 గొర్రెలు మృతిచెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని కారేపల్లి బొడ్రాయి సెంటర్లోని జంగా మధు కు చెందిన గొర్రెలు పై రాత్రి కుక్కలు దాడి చేయడంతో 21 గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి. సుమారు 300000 నష్టం జరిగిందని యజమాని తెలిపారు. ప్రభుత్వం ఆదుకొని కుక్కల బెడదను కారేపల్లి గ్రామంలో అరికట్టాలని బాధితులు వేడుకుంటున్నాడు. కుక్కల దాడులు గొర్రెలు మృతి సంఘటన తెలుసుకున్న స్థానిక టిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ,5000 ఆర్థిక సాయం చేశారు.

# నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరైన ఏఈఓలు

**జూలురుపాడు, అక్టోబర్ 01(నవ భూమి ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేను క్లస్టర్ లోని ఒక వ్యవసాయ విస్తరణాధికారి ఐదు నుంచి ఎనిమిది గ్రామాలు, ఆరు వేల నుంచి పదివేల ఎకరాలు పంట సర్వే చేయటం కష్టతరమైనదని ఇట్టి డిజిటల్ క్రాప్ సర్వే కొరకు గ్రామ స్థాయిలో సహాయకులు నియమించాలని కోరుతూ నిరసనగా రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల ఐకాస పిలుపు మేరకు మండలం లోని ఏ ఈ ఓ లు నల్ల బ్యాడ్జి లు ధరించి విధులకు హాజరయ్యారు.సర్వే కొరకు కేంద్రం ఆర్థిక సాయాన్ని అందిస్తుంది కాబట్టి అట్టి బడ్జెట్ తో ప్రతి గ్రామానికి ఒక సహాయకుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై రాష్ట్ర వ్యవసాయ సంచాలకులకు సమస్యలు విన్నవించినా పరిష్కారం చూపకుండా పని భారం పెంచారని తక్షణమే స్పందించి చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేశారు.



# ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు మృతి



**కారేపల్లి, నవభూమి, అక్టోబర్ 1 :** ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందిన సంఘటన కారేపల్లి మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా బొడ్రాస్ కుంట సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు మరణించగా ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. మండల పరిధిలోని గుట్ట కింద గుంపు గ్రామానికి చెందిన ఉండెం సూర్యనారాయణ (45), సుగుణ దంపతులు ఇల్లందు నుండి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నారు. సింగరేణి సోలార్ ప్లాంట్ లో ఎలక్ట్రికల్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్న నక్క వెంకటేష్ (35), ధరావత్ రాజు (28) కలిసి కారేపల్లి నుండి బైక్ పై భాగ్యనగర్ తండా బోడ్రాస్ కుంట సమీపంలోకి రాగా సూర్యనారాయణ, వెంకటేష్ ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో దాంతో గుట్టకింద గుంపు గ్రామానికి చెందిన ఉండెం సూర్యనారాయణ, సుగుణ, నక్క వెంకటేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ధరావత్ రాజుని ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. కారేపల్లి ఎస్సై రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# బేతంపూడి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

**టేకులపల్లి సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి :** బతుకమ్మ పండుగను పురస్కరించుకొని, సోమవారం జడ్.పి.హెచ్.యస్ బేతంపూడి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగను ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధారావత్ తారాసింగ్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను,గొప్పదనాన్ని వివరించారు. తెలంగాణలో జరుపుకునే ఈ పండుగ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు సూచనగా ఆడబిడ్డలు అందరూ సంతోషంతో జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను

# సమర్థవంతంగా అమలు చేయాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 వరకు పైలెట్ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణ
- అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ, నూతన యూ.డి.ఏ. ఏర్పాటు ప్రతిపాదనలు సమర్పించాలి








**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 01:** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్ధ వంతంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లతో, మంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమీక్షలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా.పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలుపై తదితర అంశాలను ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారులు రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించి, ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన, వీటి వల్ల వచ్చే ఫలితాలపై నివేదిక అందించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2 గ్రామ పంచాయతీలు లేదా 1 గ్రామ పంచాయతీ, 1 డివిజన్ తీసుకుని పైలెట్ విధానం ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని అన్నారు. అక్టోబర్ 3న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, అక్టోబర్ 8న సాయంత్రం నాటికి పైలెట్ మోడ్ లో వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ అమలులో వచ్చే లోపాలను సవరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఈ కార్డు కీలకం అవుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, డిజిటల్ కార్డులో వివరాల నమోదుకు సంబంధించి ఐటీ పరమైన అంశాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు నిపుణులు కేటాయిస్తామని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు కంప్యూటర్ లో నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో జారీలో ఎదురయ్యే ఇబ్బందులను పైలెట్ ప్రాజెక్టుల ద్వారా తెలుసుకొని వాటిని సవరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. సంబంధించి ఆశించిన మేర ఫలితం రాలేదని, ప్రభుత్వం పాలసీ పరమైన నిర్ణయం తీసుకుని 3 నెలలు గడిచిందని, ఇప్పటికీ దరఖాస్తుల పరిష్కారం చేయకపోవడానికి గల కారణాలను తెలియజేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులకు సంబంధించి అర్హులను మాత్రమే ఆమోదించాలని అన్నారు. జిహెచ్ఎంసి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దసరా




కంటే ముందు లబ్ధిదారులను ఫైనల్ చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఇంఛార్జి మంత్రి చైర్మన్, కలెక్టర్ కన్వీనర్ గా కమిటీ ఏర్పాటు చేసుకొని లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సన్న వడ్ల కొనుగోలు సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా పాటించాలని, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లను బియ్యంగా మార్చి జనవరి మాసం నుంచి సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తామని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని మంత్రి పేర్కొన్నారు. లిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిలి మాట్లాడుతూ, కుటుంబంలో ఉన్న మహిళ పేరు మీద ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఒక వ్యక్తి ఒకే కుటుంబంలో ఉండే విధంగా ఫ్యామిలీ కార్డుల రూపకల్పన ఉండాలని, రెండు కార్డులలో ఒకరి పేరు రావద్దని అన్నారు. అక్టోబర్ 3 నుంచి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 ప్రాంతాలను పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని, దీనికోసం అర్బన్ ప్రాంతాల్లో ఆర్.డి.ఓ, రూరల్ ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయిని గుర్తించి వారి పర్యవేక్షణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివరాలు సేకరణ పూర్తి కావాలని, దీనికి అనుగుణంగా గ్రామాలు, పట్టణ వార్డు లోని కుటుంబాల సంఖ్య ఆధారంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలనీ సీఎస్ కలెక్టర్ కు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన గ్రామాలు డివిజన్ నుంచి ప్రతి కుటుంబం వివరాలు సేకరించి వివరాల నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి రావాలని, ఆదాయ పరిమితి తో సంబంధం లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ, నూతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీరూపకల్పనకు ప్రతిపాదనలు సమగ్ర సమాచారంతో అందించాలని సీఎస్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో ఏజెన్సీ ఏరియాలను కలుప వద్దని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అర్హులైన లేఔట్ క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ సమయంలో చెరువుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. పరిధిలో ఉంటే క్రమబద్ధీకరణ చేయవద్దని, దీనికి సంబంధించి నీటి పారుదల శాఖ అధికారుల మద్దతు తీసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎస్.డి.ఆర్.ఎఫ్. మార్గదర్శకాల ప్రకారం మరమ్మత్తుకు గురైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు మొదలగు భవనాల వివరాలు పకడ్బందీగా అందజేయాలని, ఆ వివరాల ప్రకారం బడ్జెట్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకునేందుకు విడుదల చేసిన నిధులను పరిహారం అందించేందుకు, అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టేందుకు, ప్రజా సంచార ప్రదేశాల్లో చెత్త తొలగింపుకు, త్రాగునీటి పైప్ లైన్ పనుల పునరుద్ధరణ పనులకు వినియోగించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. సన్న వడ్ల కొనుగోలుకు క్వింటాల్ కు 500 రూపాయలు అధికంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అక్టోబర్ 15 నాటికి పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన మౌళిక వసతులను కల్పించాలని అన్నారు. సన్న వడ్ల గుర్తింపు ప్రభుత్వ మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ కోసం ఖమ్మం జిల్లాలో ఉన్న 5 నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని, అసెంబ్లీ నియోజకవర్గంలో కేటాయించిన బృందాలకు అవసరమైన అవగాహనను వెంటనే అందజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు ఇళ్ల లక్ష్యాలను కేటాయించి ఉదయం, సాయంత్రం వారి పనితీరు పర్యవేక్షించాలని, ఇంటింటికి తిరిగి ఆఫ్ లైన్ లో పూర్తి వివరాలు సేకరించి సర్వే చేపట్టాలని, దీనికి తగిన విధంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, మునిసిపల్ కమిషనర్లు రవిబాబు, వేణు, అహ్మద్ షఫీఉల్లా, అధికారులు, పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో వయోవృద్ధుల దినోత్సవం వేడుకలు

## ఆరిఫా రోష్ని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షహనాజ్‌ను సన్మానించిన జిల్లా కలెక్టర్



**అశ్వాపురం అక్టోబర్ 1 నవభూమి:** అశ్వాపురం మండలంలోని అశ్వాపురం మంచి కంటి నగర్ లో ఉన్న ఆరిఫా రోష్ని వృద్ధాశ్రమం నిర్వాహకురాలు షహనాజ్ ను ఆమె వృద్ధులకు చేస్తున్న సేవలు కొనియాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆమెను సన్మానించారు. మంగళవారం వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకల్లో ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం ను శాలువాతో ఘనంగా సత్కరించినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం నుంచి జరుగుతున్న వేడుకల్లో భాగంగా ఆశ్రమంలో వృద్ధుల చేత అనేక క్రీడా సాంస్కృతిక, యోగ, కార్యక్రమాలు నిర్వహించి, ఆశ్రమంలో ఆరోగ్యం, ఆహారం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించిన నిర్వాహకురాలికి చిరు శాలువాతో సత్కరించుచున్నాము అంటూ షహనాజ్ బేగంను ప్రశంసించినారు.ఎన్నో సంవత్సరాలుగా నిర్విరామంగా చేస్తున్న సేవకు విలువ కట్టలేమని వారు కొని ఆడారు. ఎంతోమంది నిరాదరణకు గురి అయిన పండుటాకులాంటి వృద్ధులను అక్కున చేర్చుకునే అమ్మలకే అమ్మ వైనారు వృద్ధులలో మానసిక ఉత్సవాన్ని కల్పించి నేనున్నాను అంటూ సేవ చేస్తు చివరి రోజులను ప్రశాంతంగా గడిపే అవకాశాన్ని ఇచ్చినారు అంటూ కలెక్టర్ ప్రశంసించి ప్రశంస పత్రాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలోని సి డి పి ఓ ఓ లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన వహించగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలోని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ తెలంగాణ వారు ఆరిఫా రోషిని వృద్ధాశ్రమ దంపతులు షహనాజ్ బేగం, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ రైతుల గోస తీర్చిన మంత్రి తుమ్మల

## హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవ రావు

**అశ్వారావుపేట రూరల్ అక్టోబర్ 1 నవభూమి:** యావత్తు తెలంగాలోనే పామ్ ఆయిల్ రైతుల గోస తీర్చిన తుమ్మల కు తెలంగాణ రైతులు ముఖ్యంగా అశ్వారావుపేట నియోజక వర్గ రైతులు ఋణపడి ఉంటామని కాంగ్రెస్ నాయకులు మొగళ్లపు చెన్నకేశవరావు అన్నారు. ఈ శుభ సందర్భంలో పేట కాంగ్రెస్ నాయకుల లో నూతన ఉత్సాహం నింపినట్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవ రావు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, అల్లపాటి రామచంద్ర ప్రసాద్ అశ్వారావుపేట పామ్ ఆయిల్ రైతులు, పలుమార్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి తెలంగాణ పామ్ ఆయిల్ రైతుల పరిస్థితి వివరించి, మద్దతు ధర తీసుకురావడంలో మంత్రి తుమ్మల, కాంగ్రెస్ పార్టీ పాత్ర ముఖ్యం అని రైతులు వారి జీవితాంతం మంత్రి కి రుణ పడి ఉంటారని, గతంలో 12,100 రూపాయలు ఉండగా మంత్రి చలవ వలన 17000 రూపాయలు పెరగడం తో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని, ఆశ్వారావుపేట కాంగ్రెస్ నాయకులు మొగలపు చెన్నకేశవరావు, జేష్ట చౌదరి, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో జల్లిపల్లి. దేవరాజు, దాసరి నాగేంద్రరావు, కాసాని పద్మ శేఖర్, సత్యవరపు బలగంగాధరావు, ముళ్లగిరి కృష్ణ, పాలవలస జీవనరావు తదితరులు పాల్గొన్నారు.



# వెంగన్నపేటలో వరి పంటలను సందర్శించిన శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖాధికారులు



తల్లాడ మండలంలోని వెంగన్నపేటలో వరి పంటలను సందర్శించిన శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖాధికారులు01.10.2024 మంగళవారం నాడు కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె రవికుమార్ శాస్త్రవేత్త డాక్టర్ వి చైతన్య మరియు తల్లాడ మండల వ్యవసాయ అధికారి శ్రీ తాజుద్దీన్ వ్యవసాయ విస్తరణ అధికారి కుమారి త్రివేణి తల్లాడ మండలంలోని లింగన్నపేట గ్రామంలో వరి పంటలను సందర్శించి రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి 1వరి: ప్రస్తుత వాతావరణం లో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉన్నందున, రైతులు గమనించినట్లయితే నివారణకు గాను ట్రై సో క్లోజోల్ంమాంకో జెబ్2.5 గ్రా లేదా కానుగా మై సిన్2.5 మిల్లీలీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. కొన్ని పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా హీరోలు వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలి. ఈ తెగులు పూర్తి నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలి. ఈ చివరి లక్షణాలు తెలుగు దశలో గమనించినట్లయితే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి శిలింద్రనాసిని అనగా కాపర హైడ్రాక్సైడ్ 2.0 గ్రాములుంస్ట్రో ఠొ మై సీన్ స్ట్రు లైట్ 0.4 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి దుప్పు చేసే దశలో ఉన్న వరి పైరు లో పిచికారి చేయాలి. అలాగే వరి పంట పుతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలింద్ర నాశినులను పిచికారి చేయరాదు. ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్యం చర్యల్లో భాగంగా ఆఖరి దాబా పొటాషిరును 15.20 కిలోలు ఎకరానికి వర్షాలు తగ్గిన తర్వాత వేయాలి. వరిలో సుడిదోమ ను గమనించడం జరిగింది. విస్తారంగా వర్షాలు కురిసి మరియు గాలిలో అధిక తేమ శాతం, ఉక్క పోత వాతావరణం ఉండటం లాంటి పరిస్థితులు సుడిదోమ ఉధృతిని గమనించడం జరిగింది. చివరి తప్ప అంతర్జిని 2 వేసే రైతులు ఉధృతంగా బట్టి నత్రజని 20 -25 కిలోలు మించి వేయరాదు. ముఖ్యంగా అంకురం నుండి చిరు పొట్ట దశలో దోమ ఉధృతిని దోహదపడే క్లోరో ఫైర్ పాస్, ప్రొ పైన పాస్ మరియు సిందటి క్ పైరి డ్రయిడ్ మరియు బయోమందులను ఆకుముడత పురుగు నివారణకు పిచికారి చేసినట్లయితే సుడిదోమ ఉధృతి ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది వాటి బదులుగా ఏసీ ఫైట్ లేదా కార్ట్ హైడ్రోక్లోరైడ్ లేదా ఫ్యా బెండ మైండ్ లేదా క్లోరోమ్ ట్రానీల్ ప్రోల్ వంటి మందులను వాడాలి. దోమ ఉధృతిని బట్టి పొలాన్ని అడపాదడక ఆరబెట్టాలి ఈ పురుగు పిల్లదశలో తెల్ల దోమలు మొక్కలు మొదల్లో వద్ద గమనిస్తే కి బ్లూ ప్రొపెజీన్1.6మి.లీ. లేదా ఏసి ఫీట్‌లిఈ మిడా క్లో ఫ్రిడ్ మందు 1.5 గ్రాము లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఇలా నివారణ చర్యలు చేసుకుంటూ రైతులు తమ దిగబడింది ఎంచుకోవాలని వారు సూచించారు

# వార్డెన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

## ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

## ఇఫ్టూ జిల్లా నాయకులు యాసారపు వెంకన్న

**గుండాల అక్టోబర్ 1 నవభూమి:** గుండాల బాలికల వసతి గృహంలో వార్డెన్ గా పని చేస్తున్న గ్రేస్ కుమారి గుండెపోటుతో అకాల మరణం చెందటం జరిగింది. కుమారి విధి నిర్వహణలో సక్రమంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులను క్రమశిక్షణగా తీర్చిదిద్దుతు అకాల మరణం చెందడం ఏజెన్సీ విద్యాభివృద్ధికి నష్టం కలిగిందని ఇఫ్టూ జిల్లా నాయకులు యాసారపు వెంకన్న అన్నారు. అలాగే మరణించిన కుమారికి ఎక్స్గేసియా తో పాటూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# నేడు ఛలో గాంధీ భవన్ పోస్టర్ ఆవిష్కరణ



**టేకులపల్లి అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి :** 317 బాధిత ఉపాధ్యాయులతో మంగళవారం ఛలో గాంధీ భవన్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు టీఎస్ టిటీఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షులు పేర్కొన్నారు.సోమవారం టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 317 బాధిత ఉపాధ్యాయులు జాక్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో గాంధీ భవన్ పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర నలుమూలల నుండి 317 ఉపాధ్యాయులు శాంతి ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం తమ స్థానిక జిల్లాలకు తమను వెంటనే బదిలీ చేయాలని, దీనివల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం ఉండదని, తాము ఎంతో మానసిక వేదనకు గురి అవుతున్నామని తమ బాధలు అర్థం చేసుకొని మా స్థానిక జిల్లాలకు తమను వెంటనే బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహనరావు, సురేష్, రవీందర్, లెనిన్, బాబు, రాణి, భారతి, స్వరూప, పద్మావతి, పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

# అంటు వ్యాధులపై శిక్షణ



**టేకులపల్లి అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి :** సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి కీటక జనిత వ్యాధులు అంటు వ్యాధులు క్షయ కుష్టు వ్యాధులపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రజలకు సోకే వ్యాధులలో కీటకాల ద్వారా ఒకరి నుంచి ఒకరికి వచ్చే వ్యాధుల శాతమే అధికంగా ఉంటుంది అని కాబట్టి కీటకాల ద్వారా వచ్చే వ్యాధులైన మలేరియా డెంగ్యూ గున్యా బోదకాలు మెదడువాపు టైఫాయిడ్ కలరా కామెర్లు ఆంత్రాక్స్ క్షయ వ్యాధి తదితర వ్యాధుల సోకే విధానం పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్యా పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, హెల్త్ సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, కౌసల్య, సింగ్ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్‌లో అర్హత సాధించిన దళితతేజాలు



**కల్లూరు, నవభూమి, అక్టోబర్ 1:** స్థానిక శాంతినగర్ విద్యార్థులు నీట్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ లో అర్హత సాధించారు. మేజర్ గ్రామపంచాయతీ పరిధి శాంతినగర్ కు చెందిన విద్యా కుసుమాలు, శాంతినగర్ నిరుపేద కుటుంబాలకు చెందిన దళిత తేజాలు కొత్తపల్లి స్వరూప తండ్రివెంకటేశ్వర్లు. తండ్రి మరణించిన కానీ దుఃఖాన్ని దుగమింగుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించింది నీట్ ఎగ్జామ్ లో 565 మార్కులు సాధించి వరంగల్ కాకతీయ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. మరో నిరుపేద కుటుంబానికి చెందిన తేళ్ల పుట్ట ఉదయ్ కిరణ్ తండ్రి రాంబాబు. తల్లిదండ్రుల కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తన తల్లిదండ్రుల ఆశలు నెరవేరుస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించి వరంగల్ ప్రతిమ వైద్య కళాశాలలో సీటు సాధించాడు .శాంతినగర్ చెందిన మరో విద్యార్థిని ఖమ్మంపాటి స్నేహ తండ్రి బాలస్వామి. తల్లిదండ్రులు తన పై పెట్టుకున్న నమ్మకాన్ని అమ్ముచేయకుండా వారి ఆశలు నెరవేరుస్తూ పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలలో సీటు సాధించి శాంతి నగరకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ లో సీట్లు సాధించిన విద్యార్థులను శాంతినగర్ పెద్దలు,మేధావులు, రాజకీయ నాయకులు, యువత అభినందనలు తెలిపారు . వైద్య వృత్తిపై మక్కువతో విద్యపై దృష్టి సారించి అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవడంతో హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు లో ఉన్నతంగా ఎదిగి ఆదర్శంగా నిలవాలని కోరారు. తమ తల్లిదండ్రుల కల నెరవేరుస్తూ,పట్టుదలతో కష్టపడి చదివి ఎంబిబిఎస్ లో సీట్లు సాధించారు. వైద్య విద్యలో సీట్లు సాధించి శాంతినగర్ భావితరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు.

# లారీ యజమానుల సంఘానికి సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 1 :** లారీ యజమానుల సంఘానికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు.మంగళవారం క్యాంప్ క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి లారీ యజమానుల సంఘం ఎన్నికల్లో గెలిచిన అధ్యక్షులు రావి నాగేశ్వరావు , ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్, కార్యదర్శి కొండపల్లి రమేష్ రెడ్డి, ఉప కార్యదర్శి పాలకుర్తి దాసు, కోశాధికారి షేక్ మౌలాలి ఉదయం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ను కలిశారు. ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లారీ యజమానుల యూనియన్ సమస్యలు కు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో లారీ యూనియన్ సభ్యులకు, యాజమాన్యం పాల్గొన్నారు.

# అశ్వారావుపేట బడిలో బతుకమ్మ సంబురాలు

**అశ్వారావుపేట రూరల్ అక్టోబర్ 1 నవభూమి:** జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్సు పరిధిలోని పలు పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ప్రారంభించారు. ఈ సంర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణా సాంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని, రకరకాల పూలను ఒక్కటిగా పేర్చి బతుకమ్మ ఆడటం సమైక్యతకు చిహ్నమని అన్నారు. ఈ సాంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశ్యంతోనే పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను నిర్వహించామని అన్నారు. అనంతరం బతుకమ్మలను పేర్చిన విద్యార్థినిలకు బహుమతులను ప్రకటించి అందించారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# బోడు ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**టేకులపల్లి అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి:** బోడు ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సంబరాల్లో ముఖ్య అతిథిగా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.హాథిరామ్ నాయక్, మండల విద్యాశాఖ అధికారి అజ్మీరా జగన్ నాయక్, పాల్గొన్నారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విధ్యార్థులు, మహిళలు, పిల్లలు బతుకమ్మ సంబరాలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ రావు, బాలాజీ నాయక్, దేవీలాల్, గిరిబాబు, శంకర్, కిషోర్, శ్రీనివాస్, జ్యోతి, ఉమా, పొట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### తహసిల్దార్ పివి రామకృష్ణ



**తిరుమలాయపాలెం నవ భూమి అక్టోబర్ 01** మండల కేంద్రమైన తిరుమలాయపాలెం గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 254లో పది ఎకరాల ఒక కుంట భూమి ఉండగా అందులో ఒక ఎకరం భూమిని తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కొప్పుల అశోక్ కు ఇవ్వడం జరిగింది మిగిలిన 9 ఎకరాల ఒక గుంట భూమికి ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టడం జరిగింది ఇట్టి భూమిని ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు

# రూ. 2.80 కోట్ల విలువ చేసే గంజాయి దాహనం

### ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో 1120 కేజీల కేజీల గంజాయి దగ్ధం







**ఖమ్మం నవభూమి బ్యూరో,అక్టోబర్ 01:** ఖమ్మం జిల్లాలోని ఆరు ఎక్సైజ్ పోలీషన్ల పరిధిలో 72 కేసుల్లో పట్టుకున్న 1120 కేజీల గంజాయిని ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం దాహనం చేశారు. ప్రభుత్వ అనుమతి కలిగిన ఎడబ్ల్యూఎస్ కన్సల్టింగ్ లిమిటేడ్ గోపాలపేట తల్లాడ మండలంలో దాహనం చేశారు. ఖమ్మం, 1, 2, నేల కొండపల్లి , వైరా, మధిర, సత్తుపత్తి అబ్కారీ స్టేషన్ పరిధిలో 72 కేసుల్లో పట్టుబ డిన గంజాయిని దగ్ధం చేశారు. గంజాయి దగ్ధం కార్యక్రమంలో అసిస్టేంట్ కమిషనర్ గణేష్,ఏఈఎస్ వేణుగోపాల్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ల సీఐలు పాల్గన్నారు. ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 40 కేసుల్లో 484 కేజీల గంజాయి, ఖమ్మం 2 స్టేషన్‌లో 15 కేసుల్లో 170 కేజీలు, నేటలకొండపల్లి స్టేషన్‌లో ఒక కేసులో 140 కేజీలు, వైరా స్టేషన్‌లో ఆరు కేసుల్లో 90 కేజీలు, మధిర స్టేషన్ పరిధి లో 9 కేసుల్లో 224 కేజీలు, సత్తుపల్లిలో ఒక కేసులో 10 కేజీల గంజాయిని ఎక్సైజ్ తీసుకొని డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో గంజాయిని దాగ్ధం చేశారు.

# గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

**టేకులపల్లి అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి :** టేకులపల్లి మండలంలోని గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కలిసి ఘనంగా ఉత్సాహంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. తెలంగాణలో బతుకమ్మ అంటేనే తెలంగాణ తెలంగాణ అంటేనే బతుకమ్మ. సూర్యుడు, చంద్రుడిని అన్ని పండుగలను కొలుచుకుంటారు. కానీ తీరొక్క పువ్వులతో కొలిచే పండుగ ఈ బతుకమ్మ పండుగ ఈ బతుకమ్మను జరుపుకోవడానికి ఒక చిన్న కథను చెప్పుకుంటారు. ఒక రాజ్యంలో ఏడుగురు అన్నదమ్ముల ముద్దుల చెల్లెలు బతుకమ్మ ఉండేవారు ఏడుగురు చాలా అల్లారుముద్దుగా ఆమెను పెంచుతూ ఉంటారు. కానీ వారి భార్యలకు ఆమె అంటే ఇష్టం ఉండదు. ఒకరోజు ఈ ఏడుగురు అన్నదమ్ములు వేటకు వెళ్లగానే వారి భార్యలు తమ ఆడపడుచును హింసించి పాలలో విషం కలిపి ఇవ్వడం వలన ఆమె మరణిస్తుంది. ఆమెను వాళ్ల వదినలు తంగేడు చెట్టు కింద మట్టిలో పూడ్సేసారు. దాంతో ఆ చెట్టు విరగబోసింది. వాళ్ళ అన్నలు ఆమెను వెతకగా ఎక్కడ కనిపించలేదు. ఇంతలో ఆ చెట్టు దగ్గరకు వెళ్ళగా అందులో నుండి ఆమె మాటలు వినిపిస్తున్నాయి. అప్పుడు వారు ఆమెకు ఏమి కావాలో కోరుకో మన్నారు. ఆమె ప్రతి సంవత్సరం నన్ను పూలతో కొలుచుకోవాలని చెప్పింది. ఆ విధంగా ఈ పండుగ జరుపుకుంటారు. ఈ బతుకమ్మ వేడుకలలో గ్రావిటీ ప్రీమియర్ పాఠశాల కరస్పాండెంట్ పూన్య నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి ఉపాధ్యాయులు గంగా, భవాని, సంధ్య, రేణుక, సరస్వతి, స్వాతి, సంజు, ఆదిత్య, లలిత, పాఠశాల సబార్డ్ నెట్ సుశీల, మంగమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## శతాధిక వృద్ధురాలు మృతి



**కారేపల్లి,నవభూమి, అక్టోబర్ 1:** మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు వడ్డే శాంతమ్మ (101) సోమవారం రాత్రి మృతి చెందారు. ఆమెకు ఏడుగురు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. మనుమలు, మనువరాళ్లు, ముని మనవలు, ముని మనవరాళ్లు కలిపి వందమందికి పైగా కుటుంబ సభ్యులున్నారు.. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ఆమె కుమారుడు సీపీఐ మాస్ లైన్ నేత వడ్డే వెంకటేశ్వర్లుకు సానుభూతి తెలియజేశారు.

## బడిలో బతుకమ్మ





**అశ్వారావుపేట టౌన్ అక్టోబర్ 1 నవభూమి:** అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ప్రారంభించారు. ఈ సంర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణా సాంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని, రకరకాలపూలను ఒక్కటిగా పేర్చి బతుకమ్మ ఆడటం సమైక్యతకు చిహ్నమని అన్నారు. ఈ సాంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశ్యంతోనే పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను నిర్వహించామని అన్నారు. అనంతరం బతుకమ్మలను పేర్చిన విద్యార్థినిలకు బహుమతులను ప్రకటించి అందించారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలల పాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## యువ దంపతుల ఆత్మహత్యతో విషాద ఛాయలు



**జూలూరుపాడు,అక్టోబర్ 01(నవ భూమి ప్రతినిధి)** మండల పరిధిలోని సాయి రాం తండా గ్రామానికి చెందిన యువ దంపతులు హలావత్ రత్న కుమార్ పార్వతి ఒకే గ్రామానికి చెందిన వారు. ఉన్నత విద్యావంతులు.ఉద్యోగ అన్వేషణ తో పాటు జిల్లా కేంద్రంలో ప్రయివేటు ఉద్యోగాలు చేస్తున్నట్టు సమాచారం.ఉద్యోగం ఇప్పిస్తానని ఒక వ్యక్తి డబ్బు తీసుకొని మోసం చేశాడని దీంతో మనస్తాపం చెంది దిక్కు తోచని స్థితిలో ఆత్మ హత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.సోమ వారం పురుగు మందు తాగి అపస్మారక స్థితిలో వున్నవారిని కొత్త గూడెం,ఖమ్మం తరలించినా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లారు.అక్కడ దంపతులు మరణించారు.మంగళ వారం కొత్త గూడెం లో శవ పంచనామా చేసి మృత దేహాలను స్వగ్రామానికి తరలించారు.అచేతన స్థితిలో ఉన్నవారిని చూసిన తల్లి దండ్రులు,బంధువుల రోదనలు మిన్నంటాయి. వీరి మరణానికి కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సిపిఎం పార్టీ రెండు శాఖల కార్యదర్శిలు ఏకగ్రీవ ఎన్నిక

### కార్యదర్శులుగా పొట్ట రమేష్ ఊకే లక్ష్మి





**ములకలపల్లి అక్టోబర్ 1 నవభూమి:** ములకలపల్లి మండలంలో మోగరాలగుప్ప సిపిఎం పార్టీ శాఖా మహాసభలు పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మొగరాలగుప్ప రెండు శాఖల మహాసభలో నూతన కార్యదర్శిలుగా పొట్ట రమేష్, ఊకే లక్ష్మి లను శాఖ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన నూతన కార్యదర్శులు పొట్ట రమేష్ ఊకే లక్ష్మి లకు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఎన్నికైన నూతన కార్యదర్శులు ఉద్దేశించి పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాల అమలుకు కృషి చెయ్యాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరుస్తూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ కర్తవ్యాలను అమలుకు కృషి చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నిమ్మల మధు, ఊకంటి రవికుమార్, కిశారి వెంకటరావు, గడ్డం వెంకటేశ్వర్లు, కొరసం వెంకటేశ్వర్లు, శాఖ సభ్యులు కోండ్రు పాపమ్మ, కీసర భద్రయ్య, కీసరి నాగరాజు, కీసరి వెంకటమ్మ, గుండి వెంకటమ్మ, తానం బుల్లెమ్మ, తానం అంజలి, బయట బైట గోపమ్మ తానం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీస్ పున ప్రారంభించండి

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేముల హరిష్

**అన్నపురెడ్డిపల్లి అక్టో%శీ%బర్ 1 నవభూమి:** గత రెండు సంవత్సరాలుగా కొత్తగూడెం ఆర్ టి సి డిపో నుండి హైద్రాబాద్ మియాపూర్ వరకు వయ చంద్రుగొండ ఎర్రగుంట వి యం బంజరు మీదుగా సర్వీస్ నెంబర్ 8929 రద్దు చేయడం వల్ల మూడు మండలాల పరిధిలోని ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు సర్వీస్ నడపడం వలన సంస్థ కు వచ్చే లాభాలు గురించి ఆర్ టి సి ఉన్నత అధికారులకు డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తో సమావేశమై అనుమానాలను నివృత్తి చేసి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వివరించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వేముల హరిష్. ఈ కార్యక్రమంలో జూపల్లి కిరణ్, సుధీర్, సురేష్, వెంకటేష్, శ్రావణ్, మిరా, రామకృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పాలనలో మహిళలపై పెరిగిన అణచివేత




**కారేపల్లి,నవభూమి, అక్టోబర్ 1: :** బీజేపీ పాలనలో మహిళలపై అఘాయిత్యాలు అణచివేత ద్రోరణి విపరీతంగా పెరిగిందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాచర్ల భారతి విమర్శించారు. మంగళవారం కారేపల్లి మండల ఐద్వా మహాసభ మాణిర్యారంలో సూరబార ధనమ్మ అధ్యక్షతన జరిగింది. ఈసభలో మాచర్ల భారతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తాచాటుతున్న పాలకులు మాత్రం తమ పురుషాధిక్యతను ప్రదర్శిస్తూ అనేక రూపాలలో వివక్షతచూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ దాని మిత్రపక్షాల పాలిత రాష్ట్రాల్కైన గుజరాత్,మణిపూర్, ఉత్తరప్రదేశ్‌లో మానవ హక్కులు మంటకలిశాయన్నారు. ప్రభుత్వంను విమర్శించిన వారిపై బుల్డోజర్లను ప్రయోగిస్తూ రక్షసపాలనను సాగిస్తున్నారన్నారు. మహిళలు వంటింటికే పరిమితంకావాలనే మనుధర్మశాస్త్రాన్ని బీజేపీ గట్టిగా సమర్ధిస్తుందన్నారు. మనుధర్మశాస్త్రం పేరుతో మృగాలుగా మారి బడుగు, బలహీన వర్గాలు, ముస్లింలు, మహిళలపై దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.2500 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళ స్వయంసహాయక సంఘాల మహిళలకు ఒకొక్కరికి రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు అందించి మహిళా సాధికారితకు పాటుపడాలని కోరారు. మహిళలు చ్కెతన్యవంతం అవ్వటం తోనే హక్కులు సాధించుకోగల్గుతారన్నారు. అంతకు ముందు మాణిక్యారంలో మహిళలు ప్రదర్శన నిర్వహించి ఐద్వా జెండాను ఎగరవేశారు. బతుకమ్మ ను పేర్చి పాటలు పాడారు. అమరుల్కైన మల్లుస్వరాజ్యం, సీతారాం ఏచూరి,కొండపల్లి దుర్గాదేవి, చాకలి ఐలమ్మల చిత్రపటాల ఎదుట నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాళ్లు తాళ్లపల్లి విజయ, కొండబోయిన ఉమావతి, మండల నాయకురాళ్లు కరపటి సీతమ్మ, పాయం వరలక్ష్మి, కేసగాని నీలిమ, పాసిన్ని పద్మ, తల్లా మల్లమ్మ, సునిత, రమాదేవి, రాంబాబియ స్వరూపరాణి, కౌలస్య, రమ్య, అరుణ తదితరులు పాల్గన్నారు.

## భాగ్యలక్ష్మి కాలనీ సంక్షేమ అధ్యక్షులుగా విజయ సాయిరెడ్డి

### సాయిబాబ ఆలయం కమిటి అధ్యక్షులుగా యాదగిరి,యాదవ్

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 1(నవభూమి ప్రతినిధి)** సుభాష్ డివిజన్ పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీలో జరిగినటువంటి సంక్షేమ సంఘం ఎన్నికలలో, ఎస్.విజయసాగర్ రెడ్డి వరుసగా మూడవసారి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.సంక్షేమ సంఘం వారు సాయిబాబ దేవాలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,దేవాలయ కమిటీ అధ్యక్షునిగా బి.యాదగిరి యాదవ్, ప్రధాన కార్యదర్శి గా నందమ్ గౌడ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ గ్రామంలోని, సిపిఆర్ కాలనీలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బోకేతో సత్కరించారు.ఈ సందర్భంగా ప్రతాప్ నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం వారిని, సాయిబాబా దేవాలయ కమిటీ వారిని అభినందించారు.సంక్షేమ సంఘం వారికి, దేవాలయ కమిటీ వారికి ఎల్లవేళలాఅందుబాటులో ఉంటా నన్నారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, కార్యవర్గ సభ్యులు వి. హరిబాబు, జి.ఎస్. రాజు,ఎస్ కే వి. రాజు, సుందరయ్య,శంకర్ చారి, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక దసరా పండుగ

**కూకట్‌పల్లి, అక్టోబర్ 01, (నవభూమి ప్రతినిధి) :**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ, దసరా పండుగలని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే పెద్ద పండుగ అయిన బతుకమ్మ, దసరా ఉత్సవాలు ముందుగా కూకట్ పల్లిలో ప్రారంభం కావడం ఆనందించదగ్గ విషయమన్నారు.